## వైసిపి ముఖ్య నేతలను కలిసిన పేడాడ రమణకుమారి

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలుగా పేడాడ రమణి కుమారి నియమితులైన సందర్భంగా విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, శాసనమండలి సభ్యురాలు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణిని, గాజువాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డిని, దేవన్ రెడ్డిని, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజుని మరియు గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు పల్ల చిన్నతల్లి,రోజా రాణి,లావణ్య,స్వాతి,పావని,బుజ్జమ్మ ,శ్రీదేవి, బి.గోవింద్,ధర్మాన శ్రీను,బుజ్జి,రాజు,పెంట రావు ,రాముతదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో శాంతి నడక

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

రోటరీ ఏర్పడి 120 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైజాగ్‌లోని రోటరీ క్లబ్‌లు బీచ్ రోడ్డులో శాంతి నడకను నిర్వహించాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖ బ్రతబాగ్చి, రోటేరియన్లను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ శాంతి కోసం, వివిధ సేవా కార్యకలాపాలు చేయడంలో రోటరీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. రోటేరియన్ కెప్టెన్ కాళీ ప్రసాద్ శాంతి సహవాసం రోటరీ ద్వారా దృష్టి సారించే రంగాల గురించి మాట్లాడారు.రోటేరియన్ రాజేశ్వర ప్రసాద్, రోటేరియన్ కె .వెంకటేశ్వరరావు, రోటేరియన్ ఆర్.నీరజ, రోటేరియన్ వెంకట రమణ, రోటేరియన్ లావణ్య, రోటేరియన్ గంగాధర్, రోటేరియన్ అల్తాఫ్, రోటేరియన్ సునీత, రోటేరియన్ రాంబాబు, రోటేరియన్ కామేశ్వరరావు, రోటేరియన్ శశి జైస్వాల్ మరియు ఇతర ప్రముఖ రోటేరియన్లు ఈ నడకలో పాల్గొన్నారు.

## శివరాత్రి సముద్ర స్నానాలకు పటిష్ట భద్రత..!

విశాఖ క్రైం :ఫ్బిబ్రవరి23 ప్రభాత వార్త

విశాఖలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా విశాఖ పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆధ్వర్యంలో విశాఖలో పలు సున్నితమైన ప్రాంతాలలో 24 గంటలూ నిఘా ఉంచడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. అనుమానిత వ్యక్తుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.దీని కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా స్నానం చేసేందుకు విశాఖ బీచ్ కు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో ముమ్మర భద్రత ఏర్పాట్లు చేశారు. ఇటు కోస్టల్ బ్యాటరీ నుండి అటు భీమిలి వరకు అలాగే యారాడ,అప్పికొండ బీచ్ లలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భారీ సంఖ్య ప్రజలు బీచ్ కు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పలు చర్యలు తీసుకుంటున్నారు. శివరాత్రి ముందు రోజు నుండి కూడా బీచ్ పరిధిలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నారు.డ్రోన్ కెమెరాల తో పూర్తిస్థాయిలో నిఘా పెట్టనున్నారు. అలాగే మట్టిలో కూడా ప్రత్యేక పోలీసు బృందాలు విధులు నిర్వహించనున్నాయి. బీచ్ లో స్నానాలు రోజున తెల్లవారు 3 గంటల నుంచి భక్తుల తాకిడి ఉంటున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆరోజు సుమారు 1500 మందికి పైగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లలో పాల్గొననున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అక్కడ తీవ్రంగా రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. సందులో సడేమియాగా పీక్ పాకెటర్స్ కూడా జనంలో కలిసిపోయి అని చెప్పే అవకాశం ఉంది. అలాగే మందుబాబులు కూడా వీర విహంగం చేసే అవకాశం కూడా ఉంది. ఇక చిల్లర దొంగతనాలు సరే సరి. శివరాత్రి సందర్భంగా బీచ్ రోడ్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. బీచ్ లోనే కాకుండా బీచ్ రోడ్డులో కూడా పోలీసులు పహారా కాయనున్నారు. సామాన్య ప్రజలకు అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో పలు చర్యలు తీసుకొనుంది. సుమారుగా రెండు నుంచి ఐదు లక్షల మంది భక్తులు సముద్ర స్నానానికి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

**పటిష్ట చర్యలు తీసుకున్నాం సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ**

సముద్ర స్నానాలు సందర్భంగా బీచ్ లో ఎటువంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఇప్పటికే సంబంధిత పోలీసు అధికారులతో పూర్తిస్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. విశాఖలో ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో విశాఖ నలుమూలల నుంచి భక్తులు రావడం జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది కూడా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నగరంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.అలాగే సముద్ర స్థానాలు వద్ద కూడా పూర్తిస్థాయిలో పోలీసు నిఘా పెట్టడం జరిగిందన్నారు.

## గణేష్.. చట్టం తన పని తాను చేసుకుపోతుందమ్మా..

(7వ పేజీ నుంచి తరువాయి)

తక్కువ మాటలు మాట్లాడటం మంచి పద్ధతి కాదని మధు విమర్శించారు. అయ్యన్న ఇంటి గోడను కూల్చే ఘటనలపై అప్పట్లో అధికారులే నిర్ణయం తీసుకుని పని చేసుకున్నారు. ఆక్రమణలుంటే తొలగిస్తామని అప్పట్లో ఉపన్యాసాలు ఇచ్చిన గణేష్, ఇప్పుడు మదత రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. అప్పుడు అయ్యన్నకు ముందుగా నోటీసు ఇవ్వకుండా, అర్థరాత్రి గోడపై అంటించి, వందల మంది పోలీసుల సమక్షంలో కూల్చేందుకు ప్రయత్నించారని అన్నారు. ఆ రోజు చట్టం తన పని తాను చేసుకుంటుందని చెప్పిన గణేష్, ఇప్పుడు చట్టం తన పని తాను చేసుకుని పోతుంటే అన్యాయం అని చిందులు వేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. అక్రమ భూమిలో నిర్మించిన ఈ కట్టడం సక్రమమేనని దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. కక్షపూరిత చర్యలంటూ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని, దళిత డాక్టర్ సుధాకర్ వ్యవహారంలో గణేష్ ఏ విధంగా వ్యవహరించారో అందరికీ తెలుసని అన్నారు. జగన్‌కు, గణేష్‌కు తెలియకుండా అయ్యన్న ఇంటి గోడను కూల్చారా? అని ప్రశ్నించారు. "మీరు చంపేస్తే మేం చూస్తూ ఊరుకోమని, అధికారంలేని సమయంలోనే ఎదురొడ్డి నిలబడ్డామని, ఇది ఇంకా ముగియలేదని, ముందుంది ముసళ్ల పండగ," అని మధు హెచ్చరించారు. అప్పట్లో అయ్యన్న తప్పు చేశారని ఆరోపించిన గణేష్, అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. హుందాగా వ్యవహరించకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే అయ్యన్న ఒప్పుకోరని స్పష్టం చేశారు. "మాజీ ఎమ్మెల్యే గణేష్, మీ ఇల్లు ఎక్కడ నిర్మించారు? విలేకరులకు చూపించండి, అసలు బండారం బయటపడుతుంది," అని మధు వ్యాఖ్యానించారు.

## వాల్తేర్ డివిజన్ మేనేజర్‌గా లలిత్ బోహ్రా బాధ్యతల స్వీకరణ

(7వ పేజీ నుంచి తరువాయి)

పాత్ర పోషించారు. ఆయన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీకి డైరెక్టర్ జనరల్ గా కూడా పనిచేశారు. ఆయన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్ లిమిటెడ్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్లలో డైరెక్టర్ బోర్డులో సభ్యుడిగా ఉన్నారు. రైల్వేలో పనిచేస్తున్నప్పుడు ఆయన చీఫ్ కమర్షియల్ మేనేజర్, చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పనిచేశారు. ఆయన కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా కూడా లలిత్ బోహ్రా పని చేశారు. అతిపెద్ద డ్రై పోర్టును ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. లలిత్ బోహ్రా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి నుండి బి.టెక్ (ఎలక్ట్రికల్ ఇంజనీర్) బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పిలాని నుండి ఎంబీఏ (ఫైనాన్స్) పట్టా పొందారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

(7వ పేజీ నుంచి తరువాయి)

కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. విధులు కేటాయించిన వారందరికీ అధికారి పత్రాలను అందజేశారు. తర్వాత జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, శిక్షణ నోడల్ అధికారి సుధాసాగర్ ఆధ్వర్యంలో పీవో, ఏపీవో, ఓపీవోలకు శిక్షణ అందజేశారు.

## 'గీతం'ను సందర్శించిన యు.ఎన్.సి.డబ్ల్యు ఛాన్సలర్

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రొఫెసర్ ఎరోల్ డిసోజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి. గుణశేఖరన్, మరియు వివిధ పాఠశాలల డీన్లతో చర్చలలో పాల్గొన్నారు.ముఖ్యంగా సహపరిశోధన కార్యక్రమాలు, అధ్యాపకుల మార్పిడి ప్రోగ్రామ్‌లు, సంయుక్త అకడమిక్ కార్యక్రమాలు వంటి పరస్పర ప్రయోజనకరమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్శన ద్వారా గీతం యు.ఎన్.సి.డబ్ల్యు. మధ్య అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి , భవిష్యత్తులో విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకులకు అనేక ప్రయోజనాలను అందించడానికి ఉపయోగపడగలదని చర్చలలో పాల్గొన్న డీన్ లు అభిప్రాయపడ్డారు.

## త్రోబాల్ క్రీడాకారిణిని అభినందించిన అవంతి శ్రీనివాసరావు

(7వ పేజీ నుంచి తరువాయి)

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైంది. జననిని మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ , డైరెక్టర్ ఆకుల చంద్రశేఖర్ , పీఈటి చంద్రశేఖర్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## దయచూపే.. నాధుడే కరువు..!

(7వ పేజీ నుంచి తరువాయి)

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం జరుగుతుంది. దశాబ్దాలుగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ తమ హక్కులను కోల్పోతున్న పోలీసులు మాత్రం ఆందోళనలకు దూరంగా ఉంటున్నారు. తమ హక్కులను సాధించుకోలేని స్థితిలో ఉంటున్నారు. ఏమి చేయాలన సరే పై అధికారుల నుంచి సస్పెన్షన్ ఆర్డర్లు రావడం జరుగుతుంది. పోలీస్ శాఖకు వ్యతిరేకంగా పోలీసులు ఎవరు కూడా పోరాడలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రస్తుతం విశాఖలో ఉంటున్న పోలీసుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. తమ కష్టాలను, బాధలను ఎవరికి చెప్పుకున్నా ఇటువంటి ప్రయోజనం లేదనే విషయం వారికి తెలుసు. ఇక తప్పని పరిస్థితిలో సమస్యల వలయం నుండి బయటకు రాలేక విధులు నిర్వహిస్తూనే ఉన్నారు.

**తీవ్ర ఒత్తిడితో విధుల నిర్వహణ..**

పని భారం వలన తీవ్ర ఒత్తిడితో పోలీసులు పలు అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి విధులలో ఉండటం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, సరైన నిద్ర లేకపోవడం,పై అధికారుల వేధింపుల తో మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ కారణంగా పలువురు అనారోగ్యానికి గురవుతున్నారు. దీర్ఘ కాల రోగాల బారిన పడుతున్నారు. వీక్లీ ఆఫ్ లు అనేవి ఉన్న అవి పేరుకు మాత్రమే ఉండటంతో సరదాగా ఒక రోజు కుటుంబంతో గడిపే ఆకాశం లేకుండా పోతుంది. అనారోగ్యానికి గురైతే చికిత్స చేసుకోవడానికి కూడా సెలవులు లేకపోవడంతో పలు అవస్థలు పడుతున్నట్లు తెలుస్తుంది. విశాఖ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో పనిచేసే హెూంగార్డు నుంచి డ్రైవర్లు, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, రైటర్, సెంట్రీ, ఏఎస్ఐ,ఎస్ఐ, సిఐ లు కూడా పని భారంతో ఇబ్బందులు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో అరకొరగా ఉన్న వీక్లీ ఆఫ్ లు నేడు వీక్లీ ఆఫ్ ల పరిస్థితి లేదన్నట్లుగా ఉంది.

**పెరిగిన పనిభారం..**

దీనికి తోడు పోలీసు స్టేషన్ కు వచ్చే కేసుల సంఖ్య కూడా ఎక్కువ కావడం, నగరానికి తరచూ విఐపిలు రావడంతో వారి బందోబస్తు డ్యూటీలుగా నిర్విరామంగా ఉండటంతో విరామం లేకుండా పనిచేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో తమ గోడును ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. తమ అవస్థలను పై అధికారులతో ఎవరితో అయినా చెప్పుకుందాం అన్న సరే, సదరు అధికారుల నుంచి ఎటువంటి ప్రమాదం ముంచుకు వస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. నగరంలోని ఉన్న పోలీస్ స్టేషన్లో చాలావరకు ఖాళీలు ఉన్నాయి. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడంతో పోలీసులపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కొన్నాళ్లగా ఖాళీలను భర్తీ చేయాలని పలువురు పోలీసు అధికారులు ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం మానేశాయి. ఉన్న సిబ్బందితోనే స్టేషన్ విధులను నిర్వహించాలని సూచాయిగా ప్రభుత్వ అధికారుల నుంచి ఆదేశాలు వస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితుల్లో పని భారం ఎక్కువైనా సరే పలు అవస్థలు పడుతూనే విధులు నిర్వహిస్తున్నారు.

**అనారోగ్యం బారిన పడుతున్న పోలీసులు..**

నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ ఉండటం వలన సమయానికి తగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల, సరియైన నిద్ర లేకపోవడం వల్ల పోలీసులు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఇబ్బందులు పడుతున్నారు. దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారు. క్షణం తీరిక లేక విధులు నిర్వహిస్తున్న పోలీసులు పలు అవస్థలు పడాల్సి వస్తుంది.నిర్విరామంగా పనిచేయడం వలన అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. పని భారం వలన తీవ్ర ఒత్తిడితో మానసిక రుగ్మతలకు గురవుతున్నారు. కింద స్థాయి సిబ్బంది నుంచి సిఐ స్థాయి అధికారుల వరకు అందరు కూడా ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. సరదాగా ఒకరోజైనా కుటుంబంతో ఉండాలని అనుకున్న అది అయ్యే పని కాదని ఆవేదన చెందుతున్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నా సరే సెలవులు ఇవ్వకుండా విధులలో కొనసాగిస్తున్నారనే ఆరోపణలు కూడా వెలువెత్తుతున్నాయి.తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు కూడా విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**కుటుంబాలకు దూరంగా..**

కోరలు చాచే చలిలోను, మండుటెండలో ను, వర్షంలోను.రాత్రిళ్లు సైతం విధులు నిర్వహిస్తున్న పోలీసులకు నుంచి భార్య పిల్లల తో సరదాగా గడిపే అవకాశాలు తక్కువే అని చెప్పాలి.కుటుంబ సభ్యులు కూడా వీరి కోసం ఎదురుచూస్తు ఉండటం సర్వసాధారణం అయిపోయింది. బందోబస్తు విధులు తర్వాత కూడా ఇంటికి వెళ్లకుండా నేరుగా పోలీసు స్టేషన్ లో కూడా విధులు నిర్వహించాల్సి వస్తుంది. సిబ్బంది కొరతతోనే ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.వీక్లీ ఆఫ్ సమయంలో కూడా వారికి స్టేషన్ విధులు అప్పగిస్తున్నారని కుటుంబ సభ్యులు అంటున్నారు. వీక్లీ ఆఫ్ లు సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**దీర్ఘకాలిక రోగాలతో..**

పోలీస్ శాఖ లో పనిచేస్తున్న పలువురు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నారు. పని భారం కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం బారిన పడుతున్నారు. చికిత్స చేయించు కునేందుకు కూడా సెలవులు దొరకడం లేదని పోలీసులు వాపోతున్నారు. సాధారణంగా వచ్చే రక్తపోటు, మధుమేహం, గుండె, ఇతర సమస్యలను తగిన సమయంలో గుర్తించలేకపోవడంతో అవి క్రమేపీ తీవ్రమై ఒక్కసారిగా ప్రాణాలను హరించి వేస్తున్నాయి. దీంతో పోలీసులు తమ ఆరోగ్యం పై ఆందోళన చెందుతున్నారు.

**సిపి చర్యలు తీసుకోవాలి..**

నగంలోని పలు పోలీస్ స్టేషన్లలో పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీని పలువురు పోలీసులు, పోలీస్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ప్రతి పోలీసు స్టేషన్ లో సిబ్బంది కొరత ఉంది. కొత్త నియమాలను చేపడితే పని భారం తగ్గే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. అలాగే పోలీసుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అంటున్నారు. ఇప్పటికే పోలీసుల సంక్షేమంపై దృష్టి సారించిన సిపి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారు. పోలీసులకు అలాగే వారి కుటుంబ సభ్యులకు తన పరిధి మేరకు పూర్తి సహాయాన్ని అందజేస్తున్నారు. పోలీసులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాటిని పూర్తిగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నేత్రపర్వంగా ఉపమాక వెంకన్న పెండ్లిరాటోత్సవం

(7వ పేజీ నుంచి తరువాయి)

ఎంబి షాపింగ్ మహల్ కు చెందిన మామిడి నాగేశ్వరరావు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్ , ఆలయ మాజీ చైర్మన్లు కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకులరాజు), ఆకేటి గోవిందరావు, సీరం నరసింహమూర్తి ,ఎలమంచిలి తాతబాబు, మీగడ సత్యనారాయణమూర్తి, కోసూరి శ్రీనివాసరావు, కొల్లాటి బుజ్జి, పాము గణేశ్వరరావు, నరిసే దిలీప్ ,కొప్పిశెట్టి జగదీష్, వెలగా శ్రీను, వెలగా సుధాకర్ ,పిక్కి గంగరాజు, తోట అప్పారావు ,సిద్ధ బత్తుల జోగారావు కుమారుడు, గరగ సూరిబాబు కుమారుడు, నరిసే హరిబాబు ,డి. రాంబాబు, నున్న బాబాజీ, కొప్పిశెట్టి వాసు, తోపాటు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## దీపం గ్యాస్ పంపిణీపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

(7వ పేజీ నుంచి తరువాయి)

చేయకుండా సంబంధిత డీలర్లు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రతి ఫిర్యాదుకు అయిదు వేల రూపాయలు చొప్పున అపరాధరుసుం విధించడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ సమయంలో తూనిక యంత్రంతో తూచి లబ్దిదారునికి అందించాలని, అందుకు గాను తూనికల శాఖ నుండి ఆమోదం పొందిన కాటాలను వినియోగించాలని తెలిపారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులపై విచారణ జరిపి సకాలంలో నివేదికలు అందించాలని సివిల్ సప్లయి అధికారులను జాయింటు కలెక్టరు ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్. మూర్తి, తూనికలు కొలతల శాఖ సహాయ కంట్రోలర్ బి. రామచంద్రరావు, గ్యాస్ కంపెనీల డీలర్లు, సివిల్ సప్లయి డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు పాత్ర కీలకం

(7వ పేజీ నుంచి తరువాయి)

నియమించిన పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పర్యవేక్షించ వలసి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా చూడటమే కాకుండా, ఉల్లంఘన జరిగితే, ఆ సమాచారాన్ని సీల్డ్ కవర్లో పెట్టి సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రతి పరిశీలకులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తూ.చ తప్పక పాటించాలని, అందువలన ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన చేసుకొని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగు ప్రక్రియలో కలుగజేసుకోకూడదని తెలిపారు. పోలింగు నిర్ణీత సమయానికి ప్రారంభించాలన్నారు. బ్యాలెట్ బాక్సులు ఖాళీగా ఉన్న విషయాన్ని ఏజెంట్లు సమక్షంలోనే నిర్ధారించుకొని, పోలింగు ప్రారంభించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు మైక్రో అబ్జర్వర్లు విధులపై శిక్షణ అందించారు.

## మహాశివరాత్రి పర్వదినానికి గెద్దపేట సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ముస్తాబు.



పద్మనాభం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

మహాశివరాత్రి మహెూత్సవాలకు మండలంలో గెద్దపేట గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ముస్తాబైంది. ఈ నెల 26 ఉదయం నుండి 27 తెల్లవారుజాము వరకు అభిషేకాలు, పూజా కార్యక్రమాలు, మహా రుద్రాభిషేకాలు, సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఆలయ ధర్మకర్త పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జరగనున్నాయని అర్చకులు తెలిపారు. అలాగే పద్మనాభం, కుర్రపల్లి, గందవరం, బి.తాళ్లవలస, తునివలస, రెడ్డిపల్లి, అనంతవరం, మద్దిగ్రామాలలో ఉన్న శివాలయాలు కూడా మహాశివరాత్రికి సిద్ధమయ్యాయి. అలాగే పలు గ్రామాలలో 27 న అన్న సంతర్పణలు జరగనున్నాయి. అయితే భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేసారు.



## బాల్య క్యాన్సర్ ముందుగా గుర్తించడంతో నివారణ సాధ్యం

-మేనేజింగ్ డైరెక్టర్ డా. మురళీ కృష్ణ

జగదాంబ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న జరుపుకునే అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవం సంధర్భంగా చిన్నారుల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంచడమే లక్ష్య%శీ%గా మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ %d% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, శ్రేయా క్యాన్సర్ ఫౌండేషన్ కలిసి "ఇన్స్పైరింగ్ యాక్షన్ 2025" కార్యక్రమాన్ని అక్కయ్యపాలెం విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వద్ద విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ %d% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. మురళీ కృష్ణ మాట్లాడుతూ, చిన్నతనంలో క్యాన్సర్‌ను తొందరగా గుర్తించడంతో నివారణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డా. వై. రజనీ ప్రియా,డా. బాలా స్టాలిన్ చౌదరి, డా. ప్రవీణ వూన్నా,డా. జే. శివ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం వల్ల మరణాలను తగ్గించవచ్చని తెలిపారు.

## జీవీఎంసీ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి..



విశాఖపట్నం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విశాఖ జీవీఎంసీ మున్సిపల్ కాంట్రాక్టర్ల సమస్యలు, ఇతర ముఖ్య అంశాలు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశములో భాగంగాఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీఎంసీ కాంట్రాక్టర్ ల అసోసియేషన్ చైర్మన్ రొంగలి జగన్నాథం, జీవీఎంసీ కాంట్రాక్టర్లు తమ సమస్యలను మీడియాకు తెలిపారు ఇప్పటివరకు జీవీఎంసీ కాంట్రాక్టర్లకు 400 కోట్లకు రూపాయలుగా పైగా బకాయిలు జీవీఎంసీ పద్దరని తద్వారా జీవీఎంసీ కాంటాక్టర్ల కుటుంబాలు ఎంతో ఆవేదన చెందుతున్నారని, ఈ నేపథ్యంలో వారు రోడ్డున పద్దారని కనుక తక్షణమే జివిఎంసి మేయర్ గొలగని హరి వెంకట కుమారి తక్షణమే స్పందించాలని అన్నారు. అరున్నర ఏళ్ల నుంచి పెండింగ్ లో వున్న స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ సుమారు 6 కోట్లు ఇప్పటికి చెల్లించలేదన్నారు కోర్టు కు వెళ్లిన వారికి చెల్లించారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గత రెండు రోజుల క్రితం జీవీఎంసీ కాంట్రాక్టర్లు వారి కుటుంబాలతో కలిసి తమ ఆవేదన కూడా అధికారులకు వెళ్లబుచ్చారని అన్నారు కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పిఎస్ ప్రసాద్, సిహెచ్ ప్రసాదరావు, బాల సత్యనారాయణ, అంగా రమేష్, ఎం వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కంటి క్యాన్సర్ నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం

అరిలోవ , ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



కంటి క్యాన్సర్ అరుదు కావచ్చు కానీ నిర్లక్ష్యం చేస్తే అది ప్రమాదకరంగా మారుతుందని హనుమంతు వాక వద్ద ఉన్న ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లావణ్య మద్ది అన్నారు. కంటి క్యాన్సర్ చాలా భయంకరమైన వ్యాధిని, కంటి క్యాన్సర్ నిర్ధారణ అయిన తరువాత చికిత్స నిర్ణయాలు కనితిరక్తం, స్థానం, పరిమాణం, పెరుగుదల తీరును మరియు జటిల తలపై ఆధారపడతాయని, క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి కంటి సంబంధిత ప్లాక్ బ్రాచి థెరపీ లేదా బాహ్య భీమ్ రేడియేషన్ ఉపయోగిస్తారు అన్నారు. కంటి క్యాన్సర్ పై త్వరిత నిర్ధారణ అదేవిధంగా జోక్యం చాలా కీలకమని తెలిపారు. చాలా మందిలో కంటి క్యాన్సర్ పై అవగాహన అవగాహన లేకపోవడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు.

## మృతిని బంధువుల రాస్తారోకో

### గోపాలపట్నం పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత



గోపాలపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అన్యాయంగా కేసు నమోదు చేసి విచారణ పేరిట ఇబ్బందులకు గురి చేసినందునే ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ మృతుని బంధువులు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారి మీద రాస్తారోకో చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సాయంత్రం వరకు కొనసాగిన ఆందోళన కారణంగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఇంద్రానగర్ కి చెందిన రౌతు ఆనంద్ అనే వ్యక్తి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఒక మనీ పర్సు చోరీ కేసులో నిందితునిగా పేర్కొనబడిన ఆనంద్ పలుమార్లు పోలీసులు చేపట్టిన విచారణ కారణంగా మనస్థాపన చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని, దీని వెనుక ఫిర్యాదుదారుడైన సోమేష్ తో పాటు పోలీసులు కూడా కారణమని ఆరోపణ చేస్తూ మృతుని బంధువులు పెద్ద ఎత్తున గుమిగూడి ఆందోళన చేపట్టారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా నినాదాలు చేశారు. మృతదేహాన్ని గోపాలపట్నం పోలీస్ స్టేషన్ మద్దతు తీసుకొచ్చి రోడ్డు మీద బైఠాయించడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మృతుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. దీనికి సోమేశ్ వర్గీయులు అభ్యంతరం తెలపడంతో పాటు తాము కేవలం దొంగతనం గురించి ఫిర్యాదు చేసాం తప్ప వ్యక్తిగతంగా ఎటువంటి ఇబ్బందులకు గురి చేయలేదని ఎదురు తిరిగారు. ఈ నేపథ్యంలో పోలీసులు కలుగజేసుకొని ఇరువర్గాలను శాంతింప చేయడంతో వాతావరణం అదుపులోకి వచ్చింది.

## అసెంబ్లీలో జగన్ పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

జగదాంబ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతిపక్ష హెూదా కావాలంటే జగన్మోహన్ రెడ్డి జర్మనీ వెళ్లాలని ఆయన వ్యంగ్యంగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు డా. బొల్లవరపు జాన్ వెస్లీ పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే విధంగా స్పీకర్ పరిధిలో ఉన్న విషయాలను ఆయన మాట్లాడటం చూస్తుంటే రాజ్యాంగం పట్ల అవగాహన లేకుండా ఆయన మాట్లాడుతున్నట్లు ఉందని తెలియజేశారు. న్యాయస్థానాలు మీ చేతిలో లేవని న్యాయ వ్యవస్థలను ప్రభావితం చేసే విధంగా మాట్లాడడం నేరమని పవన్ కళ్యాణ్ తెలుసుకుంటే మంచిదని జాన్ వెస్లీ హితవు పలికారు.

## సత్య సాయి విద్యా విహార్ గ్రాడ్యుయేషన్ వేడుకలో అలరించిన చిన్నారులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



శ్రీ సత్య సాయి విద్యా విహార్‌లోని ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు (కిండర్ గార్టెన్) గ్రాడ్యుయేషన్ వేడుకలో తమ అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమం చిన్నారుల విద్యార్థుల వేద పఠనంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బందిని ఉద్దేశించి ఎన్. ప్రేమ కుమార్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుండే జూనియర్ పిల్లలకు మానవ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు శ్రీసత్య సాయి విద్యా విహార్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. శ్రీ సత్యసాయి సంస్థలలో చదువుకునే విద్యార్థులు సేవా ధ్యేయం మరియు ఆధ్యాత్మిక నేపథ్యం కలిగిన బాధ్యతాయుతమైన పౌరులుగా రూపాంతరం చెందుతారని ఎన్. ప్రేమ కుమార్ అభిప్రాయపడ్డారు.

## ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిద్దాం :ఎండిఓ దెందుకూరి




నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త సంపద కేంద్రానికి ఏ విధంగా అందజేయాలి అనే విషయంపై ప్రజలందరికి అవగాహన కల్పిద్దామని ఆ విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ శిరీష రాణి సారధ్యంలో మండలంలోని అన్ని పంచాయితీల్లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా క్లాప్ మిత్రులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మండలంలోని అమలాపురం గ్రామపంచాయతీ నందు సోమవారం నిర్వహించారు. చెత్త నుండి సంపద తయారీ కార్యక్రమంలో భాగంగా పొడి చెత్త తడి చెత్త ను ప్రతి ఇంటి నుండి సేకరణ చేయుటకు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే ఎక్కడబడితే అక్కడ చెత్త ఉండదని తెలిపారు. చెత్త నుండి సంపద తయారిచేసి పంచాయితీలను ఆర్థికగా బలోపేతం చేయుటకుకొరకు ప్రభుత్వం వారు ఒక్కరోజు శిక్షణ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఇంటింటికి చెత్త సేకరణ, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేరుచేయుట,పాడిపశువువున్న రైతులు నుండి పేడ సేకరణ, వర్మీకంపోస్టు తయారి విధానము, కొరకు పంచాయితీ కార్యదర్శిలకు, క్లాప్ మిత్రాలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు నర్సింగరావుతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తడి పొడి చెత్తను వేరు చేసి చెత్త సంపద కేంద్రానికి ఏ విధంగా చేర్చవచ్చు అనే విషయంపై మండలంలోని అమలాపురం పంచాయతీ పరిధిలో క్లాప్ మిత్ర పంచాయతీ కార్యదర్శులకు సోమవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శి నరసింహ రావు తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 2025 మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు సోమవారం నక్కపల్లి పోలీస్ స్టేషన్ కు చేరాయి చేరిన ప్రశ్న పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తులో ఎక్కడకు చేర్చారు. ఈ ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ లాకర్లో భద్రపరిచారు. ఈ సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధికంగా 446 మంది అత్యల్పంగా 412 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకి హాజరవుతున్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకగా సీసీ కెమెరాల నిఘాతో చీఫ్ సూపర్డెంట్ కే. శ్రీదేవి, ఆఫీసర్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు.

## నూకరాజు కుటుంబానికి అండగా ఉంటాం: కొప్పిశెట్టి



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మన నూకరాజు మరణించారు. తెలుగుదేశం కార్య కర్త నూకరాజు కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కుటుంబ సభ్యులకు హామీ ఇస్తూ ధైర్యం చెప్పారు మండలంలోని జి.జగన్నాధపురం గ్రామానికి చెందిన నూకరాజు ఇటీవల మరణించారు. ఆ కుటుంబాన్ని సోమవారం నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేరుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి నేనున్నాను ధైర్యం చెబుతూ తక్షణమే పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో గ్రామ సీనియర్ నాయకులు నానేపల్లి రాఘవులు, గ్రామ ఉప సర్పంచ్ మారి శెట్టి నానాజీ, గాంధీ జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దపు తాతాజీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జల్లూరి సుదర్శన్ రావు, గ్రామ శాఖ ఐటిడి పి.మాస ప్రసాద్ ,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు టద్దలు ఉన్నారు.

## ఘనంగా రోటరీ 120వ ఆవిర్భావ దినోత్సవం



అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పట్టణ శాఖ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ కాలనీ రోటరీ హాల్ లో సోమవారం రోటరీ ఇంటర్నేషనల్ 120వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ సభ్యులచే కేకు కట్ చేసారు. అనంతరం ఘోసా హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అదే విధంగా మధ్యాహ్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల సాయిబాబా మందిరం నందు పేదలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సరిపల్లి రాజేష్, కార్యదర్శి అనిల్, రోటరీ సభ్యులు డాక్టర్ సురేష్ కుమార్ కేవీఎల్ కుమార్, బుద్ధ రమణాజీ, జిల్లా పబ్లిక్ ఇమేజ్ ఽ సతీష్, రఘురాం జోహార్,రాజేష్, నాయుడు, సర్వారం,ఉప్పల రామకృష్ణ, పీజే నాయుడు, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నేటి నుంచి మద్యం షాపుల మూసివేత



అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకూ మద్యం షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మూసివేయడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.సుధీర్ తెలిపారు. అలాగే ఎన్నికల కౌంటింగ్ ను పురస్కరించుకుని మార్చి 3 వ తేదీన కూడా షాపులు మూసి వేయబడునని తెలిపారు.

## పెదబోదుగల్లం హైస్కూల్లో ప్రత్యేక తరగతులు నిర్వహణ



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌లో గత రెండునెలలుగా రాత్రివేళల్లో తొమ్మిది గంటల వరకు అదనపు తరగతుల నిర్వహణతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభిస్తుంది. హెచ్.ఎమ్ చోడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు లు ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతీరోజు గంటన్నర సమయాన్ని ఆయా సబ్జెక్టులకు కేటాయించి విద్యార్థుల లో నెలకొన్న సందేహాలను తీరుస్తున్నారు. విద్యార్థులకు అల్పాహారంగా దాతలు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో రుచికరమైన నోరూరించే అల్పాహారాన్ని అందిస్తున్నారు.రాత్రివేళ ప్రారంభించిన తరగతులలో వెనుక బడిన విద్యార్థులు పట్ల ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపించి మెరుగైన ఫలితాల సాధనకోసం కృషిచేస్తున్నారు.తరగతుల అనంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణ లో విద్యార్థుల ఇండ్లకు చేరుకునేలా చేయడం విశేషం.ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ కనబరచడంలో భాగంగా ఎప్పటికప్పుడు వారికి వైద్యపరీక్షలు చేయిస్తున్నారు విద్యార్థుల ను ఎ,బి,సి,డి లుగా సంసిద్ధత పరీక్షల ఆధారంగా విభజించి ఎ,బి గ్రేడులవారికి ,జిల్లా, మండల టాపర్గా నిలిచేలా, సీ,డీ గ్రేడ్ లవారికి సగటు మార్కులను సాధించేలా విద్యాశాఖ కార్యాచరణ ప్రణాళిక లను అమలుచేసి ప్రగతిని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీరోజూ పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొంటున్నారు.

## చెత్త సంపద కేంద్రం పరిశీలన

నక్కపల్లి /పాయకరావుపేట రి ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం కేశవరం రాజవరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సోమవారం ఈఓఆర్డి చెక్కా చంద్రశేఖర్ తనిఖీ చేశారు. సచివాలయ కార్యదర్శుల కు వెర్మీ తయారు చేసి సంపద కొరకు చర్యలు తీసుకో వలసిందిగా ఆదేశిస్తూ మరమ్మత్తులకు లోనైనా కేంద్రాలను మరమ్మతులు చేయాలని , కేంద్రాలచుట్టూ మెస్ లు వేయవలసిందిగా సూచించారు. ఈ మేరకు కొత్తూరు, రాజవరం సచివాలయాలను తనిఖీ చేసి ఇంటి పనులు వసూలు నూటికి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కే ఎన్ సత్యనారాయణ, వీర కృష్ణ ఉన్నారు.

## కుల బహిష్కరణకు పాల్పడిన పెద్దలపై చర్యలు తీసుకోవాలి..

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



కుల బహిష్కరణ కార్యక్రమానికి పాల్పడిన కుల పెద్దలపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం బాధిత మహిళ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించి బాధితురాలి కధనం ఈ విధంగా ఉంది. అనకాపల్లి కి చెందిన అనపురెడ్డి భువనేశ్వరి కి తూర్పు గోదావరి జిల్లా రాజనగరం గ్రామానికి చెందిన సాయిని పెళ్లి చేసుకుంది. అతని వేధింపులు తాళలేక అనకాపల్లి పోలీస్ స్టేషన్ లో భువనేశ్వరి ఫిర్యాదు చేసింది. దీంతో ఆగ్రహించిన సాయి కుటుంబీకులు గ్రామ పెద్దల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో దొమ్మరి కులానికి చెందిన గ్రామ పెద్దలు ఏడుగురు భువనేశ్వరిని, ఆమె కుటుంబాన్ని కుల బహిష్కరణ చేస్తున్నట్లు నిర్ణయాన్ని ప్రకటించారు. దీంతో సదరు కులంలో వేధింపులు ఎక్కువయ్యాయి. ఎవరూ మాట్లాడడం లేదని, చివరకు మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదని వీరు వాపోయారు. తమ కష్టాలను జిల్లా కలెక్టర్ కు చెప్పుకుందామని ఇక్కడకు వచ్చామన్నారు. జిల్లా సదరు కులపెద్దలపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

## పాత పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



నిర్దిష్ట ప్రణాళికతో పెండింగ్ కేసులు పరిష్కారించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తీవ్రమైన పాత పెండింగ్ కేసులు, సాధారణ కేసులు, ఎన్.డి.పి.ఎస్ కేసులు, దొంగతనం కేసులు, రోడ్డు ప్రమాదాలు, సాధారణ మరణాలు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, ఎన్ఫోర్స్మెంట్ తదితర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పాత పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. కేసులకు సంభందించిన అన్ని వివరాలను పొందుపర్చాలన్నారు. దొంగతనం నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్ తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, రాత్రి సమయంలో రెగ్యులర్ బీట్లతో వాహనాల తనిఖీలు చేసి కట్టడి చేయాలని, నేర నియంత్రణకు విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించాలని, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై చర్యలు తీసుకోవాలని, న్యూసెన్స్/ పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గుర్తుతెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానాస్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే నాన్ బైలబుల్ వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలని, వారెంట్లు సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసి గౌరవ కోర్టుల ముందు హాజరయ్యేలా చూడాలని, కోర్టులు జారీ చేసిన నాన్ బైలబుల్ వారెంట్‌లు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో జాబితా రూపొందించి టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు పోలీస్‌శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్‌లో ప్రతిభ కనబరిచిన ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎస్.బాల సూర్యారావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ జి.అప్పన్న, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, వి.మాడుగుల ఎస్సై జి.నారాయణరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావులకు ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను అందజేశారు. అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కృష్ణ చైతన్య, ఇన్స్పెక్టర్లు కె.లక్ష్మణమూర్తి, ఎస్.బాల సూర్యారావు, ఎస్సై బి.రమణయ్య, ఎస్.ప్రసాద్, బి.సురేష్ బాబు, జిల్లా సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## పోలింగు సిబ్బందికి రెండవ విడత శిక్షణ

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



పోలింగ్ ప్రక్రియపై పీఓలు, ఏపీఓలు పూర్తి అవగాహన కల్పించుకొని ఎన్నికల విధులను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. ఈ నెల 27న జిల్లాలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలపై సెక్టారు అధికారులు, ప్రీసీడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రీసీడింగ్ అధికారులు, ఇతర పోలింగు సిబ్బందికి సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు, నిబంధనల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఈ ప్రక్రియలో సంయమనం పాటిస్తూ, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరగనుందని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పంపిణీ కేంద్రం వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రిని చెక్ లిస్ట్ లో పొందుపరచిన మేరకు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ అనంతరం తమ బృందంతో కలిసి నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సూచనలను పాటిస్తూ బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. చిన్న తప్పిదానికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వర్తించాలని తెలికారు. జిల్లాలో 2885 మంది ఓటర్లు ఉన్నారని, సాయంత్రం నాలుగు గంటల తరువాత వరుసలో గల ఓటర్లకు టోకెను ఇచ్చి ఓటింగు పక్రియ పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు కేంద్రంలో సిబ్బందికి అవసరమైన బోజన, వసతి సదుపాయాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నదన్నారు. పోలింగు కేంద్రంలో ప్రిసైడింగు అధికారి ఆదేశాలను సిబ్బంది తప్పని సరిగా పాటించాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి యిబ్బందులు రాకుండా పోలింగు పూర్తిచేయాలని తెలిపారు. పోలింగు అనంతరం బ్యాలెట్ బాక్సులు, సామగ్రిని జాగ్రత్తంగా సీలు చేసి జివియంసి హైస్కూలు నందు ఏర్పాటుచేసిన రిసెప్షనులో జాగ్రత్తగా అందజేయాలని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు పోలింగు విధానం, బ్యాలెట్ బాక్సులు నిర్వహణపై శిక్షణ అందించారు. ఎన్నికలు విధులు కేటాయించబడ్డ 12 మంది సెక్టారు అధికారులు, 58 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 76 మంది యితర పోలింగు సిబ్బంది పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి ఆలయంలో వంటశాలను ప్రారంభించిన కర్రీ ధన రెడ్డి..

ఎలమంచిలి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



పట్టణంలోని నూకాంబికా ఆలయంలో సోమవారం 3 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన వంటశాల ప్రారంభించిన కర్రీ ధన రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, లక్ష్మీనారాయణ, గంధం శివ. ఈ సందర్భంగా మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కర్రి ధన రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ నూకాంబిక ఆలయం వంటశాల లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు గురవుతున్నారని కర్రి ధన రెడ్డి ఆర్థిక సాయంతో ఈ వంటశాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని భక్తులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయిలకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



గంజాయి కేసులో ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.1,00,000 జరిమానా ను అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితులైన ఏ1 ఆరిపాక నాగేంద్ర (25), ఏ2 కొర్ర సింహాద్రి (24), ఏ3 షేక్ నజీర్ వల్లి (25), ఏ4 బాధ ఆనంద్, (22), ఏ5 బచ్చలి వెంకన్న, (34) అను ముద్దాయిలపై పై తీర్పు వెల్లడించారని తెలిపారు. పై ముద్దాయిలు తేదీ. 20-05-2021 దిన మధ్యాహ్నం మూడు గంటలకు అనకాపల్లి టౌన్ పి.యస్ పరిధిలో తుంపాల, ఏలేరు కాలువ దగ్గరలో ముద్దాయిలు హొండా స్కూటీ పై మరియు పల్సర్ బైకుపై 20 కేజీలు, 20 కేజీలు చొప్పున గంజాయి మూట్లను రెండు ద్విచక్ర వాహనాలపై అక్రమ రవాణా చేస్తూ పోలీసు వారిని చూచి భయపడి పారి పోవుటకు ప్రయత్నించగా అప్పటి ఎస్సై బి.సతీష్ వారి సిబ్బంది పట్టుకుని అదుపులోకి తీసుకోవడమైనదని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి నందనవనం శ్రీవిద్య ఈ తీర్పును వెల్లడించారని తెలిపారు.

## ఆకట్టుకున్న కోలాటాలు



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి శూళాల సంబరం సందర్భంగా భక్తమార్కెండేయ కమిటీ ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయంలో మహోత్సవాన్ని పురష్కరించుకొని భజన మండలి మహిళా సభ్యులు అలరించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా, చలువ పందిరి క్రింద భక్తమార్కెం డేయ స్వామి, భావనాఋషిస్వామి రూపాలు మహిళల కోలాటాలు కొమ్ముల డాన్స్ భక్తులను ఆనందభరితులను చేసింది. విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి వార్షికోత్సవం

కసింకోట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని జి.భీమవరం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నాయకులు తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, మొన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, నియోజవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమనమూర్తి, మండల తెలుగుదేశం నాయకులు నైను శెట్టి రమణారావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు సాధరంగా ఆహ్వానించి సాలువ కప్పి సత్కరించారు. అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకట్, మాజీ సర్పంచులు తోటకూర విజయ్ బాబు, ద్వారపు రెడ్డి సత్తిబాబు, టిడిపి నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## దారమఠంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన.. డి. ఎస్. పి శ్రీనివాసరావు

గొలుగొండ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన దారమఠం శ్రీ ఉమా ధార మల్లేశ్వర స్వామి ఆలయాన్ని నర్సీపట్నం డి. ఎస్. పి శ్రీనివాసరావు, సీఐ రేవతమ్మ తో కలిసి సందర్శించారు. శివరాత్రికి ధార మఠం వచ్చే భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు అక్కడ పరిసరాలను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అలాగే జలపాతాల వద్ద రద్దీ లేకుండా చూసేలా సిబ్బంది నియమించాలని అన్నారు. ప్రతిష్టంగా ఉండాలని తోపులాట లేకుండా దర్శనం జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట ఎస్ ఐలు రామారావు, తారకేశ్వరరావు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు

## చెత్త నుండి సంపద తయారీ ద్వారా పంచాయతీలకు మరింత ఆదాయం

కశింకోట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



చెత్త నుండి సంపద తయారీ ద్వారా పంచాయతీలకు మరింత ఆదాయం పొందవచ్చు అని మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ రవి కుమార్ అన్నారు.సోమవారం మండలం లో పేరంటాలపాలెం గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు, క్లాత్ మిత్రాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవి కుమార్ మాట్లాడుతూ చెత్త కేంద్రంలో తడిచెత్త పొడిచెత్త వేరుచేయడం, సేంద్రియ ఎరువును తయారు చేయడం, వాటిని అమ్మకంను గురించి వివరించారు. దీని నిర్వాహన వల్ల గ్రామంలో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవచ్చున్నారు.ఘన పదార్థాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ, పారిశుద్యం, చెత్త నుండి సంపద తయారు చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ పద్దతి పాటించి చెత్త నుండి సంపద కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి వెంకట లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు రామచంద్రరావు, సత్యారావు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి ఎలమంచిలి టౌన్ 4వ ఫీడర్ సంబంధించి టౌన్ కి కొత్త ఫీడర్ కొరకు లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలో మిలిటరీ కాలనీ, కొత్తపేట, యానాద్రి కాలనీ, స్టేషన్ రోడ్, మెయిన్ రోడ్, ద్వారకా నగర్, నెహ్రూ నగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి..

ఎలమంచిలి ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ పదవ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌక ర్యం కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో జిల్లా ప్రజా రవాణాధికారి కే పద్మావతి వినతిపత్రం అంద జేశారు. ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు జిల్లా రవణాధికా దృష్టికి పరీక్షలు రాసే విద్యార్థులకు సరైన సమయంలో పరీక్షా కేంద్రాలకు వెళ్లే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్...

ఎలమంచిలి,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



మండలం కృష్ణాపురం కాలనీ సమీపంలో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణాపురం కాలనీలో కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లగా ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి పదివేల ఎనిమిది వందల రూపాయలు నగదును స్వాధీనం పలుచుకున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నర్సీపట్నంలో వైసీపీ నాయకుని భవనం కూల్చివేత

### హైకోర్టు స్టేతో నిలిచిన పనులు

నర్సీపట్నం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:



నర్సీపట్నంలో వైసీపీ నాయకుడు కర్రి శ్రీనివాస్‌కు చెందిన భవనం కూల్చివేత కార్యక్రమానికి సోమవారం ఉదయం అధికారులు చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ ఈ పనులు మొదలుపెట్టారు. నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, వైసీపీ నాయకులు అక్కడకు చేరుకున్నారు. తహశీల్దార్ రామారావుతో చర్చించారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని, కోర్టు ఆదేశాలు మేరకు భవనాన్ని కూల్చివేస్తామని తహశీల్దార్ రామారావు చెప్పారు. ఆ వెంటనే కూల్చివేత పనులు ప్రారంభించారు. భవనం లోపల ఉన్న ఫర్నిచర్ ను రెవెన్యూ సిబ్బంది బయటకు తీస్తుండగా భవన యాజమాని, వైయస్సార్ పార్టీ నాయకులు అడ్డుపడ్డారు. పోలీసుల సహకారంతో సామాగ్రిని బయట పడేశారు. మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో ఉండి ఇక్కడ బిల్డింగ్ కూల్చివేతకు ఆదేశాలు ఇస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిల్లర చేష్టలు చేస్తున్నారన్నారు. కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే అధికారం ఇచ్చారచి, 50 సం.పాటు మేమే ఉంటాం అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని మేము వచ్చిన తర్వాత మీ సంగతి తేలుస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా హైకోర్టు నుండి మధ్యంతరం రావడంతో పనులను అర్థాంతరంగా నిలిపివేశారు.

## గంజాయి సేవిస్తున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు.!

నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం సమీపంలో ఉన్న పక్రుతి లేఔట్ వద్ద గంజాయి ప్యాకెట్లు కలిగి ఉన్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు సోమవారం సాయంత్రం పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై విభీషణరావు అందించిన సమాచారం ఇలా ఉంది. వచ్చిన సమాచారం మేరకు ప్రకృతి లే-ఔట్ పక్కన ఉన్న తోటలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని సమాచారం మేరకు దాడి నిర్వహించగా సమాచారంపై తనిఖీ నిర్వహించగా ఆరుగురు వ్యక్తులను వద్ద 50 గ్రాముల ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామని సేవిస్తున్నట్లు తెలిపారు. ఆమెరకు వారి వద్ద నుండి 50 గ్రాముల గంజాయి ప్యాకెట్ ను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసామని తెలిపారు.

## యర్రవరంలో పారిశుధ్యం పనులు

రణస్థలం, ఫిబ్రవరి 24ప్రభాతవార్త



మండలంలోని యర్రవరంలో పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్యం పనులు చేపట్టారు. గ్రామంలోని కాల్వల్లో పేరుకుపోయిన మురికిని తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. చెత్తచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు.

## బలవంతపు పదవీ విరమణ ప్రక్రియను విరమించుకోవాలి

### శ్యాంపిస్టన్స్ యాజమాన్యం తీరును నిరసిస్తూ తహసీల్దార్ ఆఫీస్ వద్ద సిఐటియు ధర్నా -చార్టర్ ఆఫ్ డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

రణస్థలం, ఫిబ్రవరి 24ప్రభాతవార్త



శ్యాంపిస్టన్స్ యాజమాన్యం చేపడుతున్న బలవంతపు పదవీ విరమణ ప్రక్రియను విరమించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ అమ్మన్నాయుడు, పి తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. వరిశాం శ్యాంపిస్టన్స్ పరిశ్రమలో అక్రమ లే ఆఫ్ నోటీసును నిరసిస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులంతా మండల కేంద్రంలో జాతీయ రహదారి జంక్షన్ నుంచి ప్రదర్శన నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిశాం శ్యాంపిస్టన్స్ పరిశ్రమలో లే ఆఫ్ చేయకుండా యాజమాన్యాన్ని ఆదేశించాలని, బలవంతపు పదవి విరమణ ప్రక్రియను నిలిపివేయాలని అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు, బోనస్, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్యాంపిస్టన్స్ యాజమాన్యం 2025మార్చి 1తేది నుంచి లే ఆఫ్ చేయటం కోసం ప్రభుత్వ అనుమతికై ధరఖాస్తు చేశారని తెలిపారు. మార్చి 1వ నుంచి కార్మికులను పనిలో నుండి తీసివేస్తారని భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. లే ఆఫ్‌లు చేయవద్దని శ్యాంపిస్టన్స్ యాజమాన్యానికి ప్రభుత్వం ఆదేశించవలసిందిగా వారు కోరారు. పరిశ్రమ యాజమాన్యం 30సంవత్సరాలు పూర్తైందని కార్మికులను బలవంతంగా పదవి విరమణ చేస్తున్నారని, ఇప్పటి వరకు 80మంది కార్మికులను బలవంతపు పదవీ విరమణ చేయించారని వారు ఆవేధన వ్యక్తం చేశారు. యాజమాన్యం లే ఆఫ్ నోటీను వెంటనే ఉపసంహరించుకోవాలని, అలాగే బలవంతపు పదవీ విరమణ ప్రక్రియను మానుకోవాలని, చార్టర్ ఆఫ్ డిమాండ్లను వెంటనే పరిష్కరించి వేతన ఒప్పందం అమలు చేయాలని లేని యడల పోరాటం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యాంపిస్టన్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్మ అప్పలనర్సయ్య, గొర్లె కిరణ్, నాయకులు వెలమల రమణ, ఆర్‌ఎస్ నాయుడు, కె భోగేష్, ఎన్ నాగేశ్వరరావు, గురు ఈశ్వరరావు, గొర్లె కృష్ణ, వి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రచారం

కంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నమోదు చేసుకున్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. కంచిలి మండలం ఎంఎస్‌పల్లి, డీజీపురం, బూరగాం, మఠంసరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకపాటి రఘువర్మకు మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## దోమలు బాబోయ్...దోమలు...పారిశుధ్ధ్య పనులు చేపట్టండి

కొత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పారాపురంలో దోమలు బాబోయ్.. దోమలు అంటూ గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నా పట్టించుకునే నాధులే కరువయ్యారనే విమర్శలు గ్రామంలో బాహాటంగానే వినపడుతున్నాయి. గ్రామంలో ముఖ్యంగా హరిజనవీధిలో డ్రైనేజీల్లో చాలా రోజులుగా ఎక్కడికక్కడ చెత్తాచెదారం నిల్వ ఉండిపోవడంతో దుర్వాసన వెదజల్లి దోమలు విచ్చలవిడిగా విస్తారంగా తిరుగుతున్నాయి. తద్వారా డెంగ్యూ, మలేరియా ఇతర అంటువ్యాధులు ప్రబలిపోయే ఆస్కారం ఎక్కువగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. పగలంతా దుర్వాసన, రాత్రి సమయంలో దోమలు బెడద భరించలేకపోతున్నామని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. తక్షణమే మండల పరిషత్, గ్రామపంచాయతీ, సచివాలయ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని హరిజన వాసులు కోరుతున్నారు. లేని పక్షంలో పరిస్థితులు విషమించి వీధి వాసులు అనారోగ్యం బారిన పడి ఆసుపత్రుల పాలయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పడంతో అతిశయోక్తి లేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఇంత జరుగుతున్నా పాలకులు, అధికారులు, గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై పలువురు వీధివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పాకలపాటికి మద్ధతుగా కొత్తూరు తెదేపా నేతల ముమ్మర ప్రచారం



కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల నియోజకవర్గం శాసనమండలి నుంచి పోటీ చేయుచున్న పాకలపాటి రఘువర్మకు మద్ధతుగా సోమవారం కొఊత్తరు మండలం తెలుగుదేశం సీనియర్ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ మేరకు కొత్తూరు మండలంలోని కురిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా నేతలంతా కలిసి పాకలపాటి రఘువర్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కురిగాం జెడ్పీహెచ్ పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. స్థానిక తెదేపా సీనియర్ నాయకులు అగతముడి అరుణ్‌కుమార్, పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాతల గాంధీ, గెడ్డవలస కమలాకర్, అడబోలు దశరథ, ముగిటి కృష్ణారావు, పైల లక్ష్మణరావు, కెల్ల యాదవరావు, సీపాన కాంతారావు, జామి గోవిందరావు, దిమిలి వెంకటరమణ, పిన్నింటి మన్మధరావు తదితరులు ప్రచార కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎఎన్‌యు దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ కోర్సులు

### ప్రణవి డిగ్రీ కళాశాల డైరెక్టర్ చంద్రశేఖర్ అజాద్

టెక్కలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రం ద్వారా అందిస్తున్న డిగ్రీ, పీజీ సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైందని ప్రణవి డిగ్రీ కళాశాల డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ అజాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నౌపడ ఆర్‌ఎస్ దరి ప్రణవి దూర విద్యా కేంద్రం ద్వారా 2025 కేలండర్ సంవత్సరానికి గాను విద్యార్థులు నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు పొందవచ్చుని, పూర్తి వివరాలకు 9908297992, 6300674471, 9493034488 ఫోన్ నెంబర్లుకు విద్యార్థులు సంప్రదించాలని కోరారు. యుజి కోర్సుల్లో బీఎస్సీ, బీఏ, బీకాంతో పాటు పీజీ కోర్సుల్లో ఎంఎస్‌సి అన్ని విభాగాల్లోనూ ఎం.ఎ అన్ని విభాగాలతో పాటు ఎంహెచ్‌ఆర్‌ఎం కోర్సులోనూ, ఎం.కాం (బ్యాంకింగ్, అకౌంటెన్సి)లోనూ, బిఎల్‌ఐఎస్‌సి, ఎంఎల్‌ఐఎస్‌సి కోర్సుల్లోనూ ప్రవేశాలు జరుగుతున్నాయని ఇందుకు గానూ మార్చి 31 చివరి తేదీగా గమనించాలని ఆయన కోరారు.

## ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో నవ భారత రాజ్యాంగం నిర్మాతకు చుక్కెదురు

రాజాం/సంతకవిటి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త





రాజాం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు చెక్కెదురైంది. నియోజకవర్గంలో సంతకవిటి మండలం మండ కురిటి గ్రామంలో దళిత సంఘాలు అంబద్కేర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్న క్రమంలో గ్రామంలో ఉన్న అగ్రవర్ణ కులస్తులు అడ్డుకోవడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ప్రపంచ మేధావి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న విగ్రహం ఏర్పాటు చేస్తుంటే వ్యతిరేకించడం సిగ్గుచేటని దళిత సంఘాల మండిపడుతున్నాయి. అలాగే గ్రామంలో దళితులపై చిన్న చూపు చూడడం తగదని పలువురు దళిత మేధావులు అగ్రవర్ణ కులస్తులపై విరుచుకుపడుతున్నారు. ఎలాగైనా మండకురిటి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు ఎస్సీ సామాజిక భవనాన్ని కూడా ఏర్పాటు చేసే విధంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈవిషయంపై రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ చొరవ తీసుకుని ఈ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేపట్టే దిశగా అడుగులు వేయాలని నియోజకవర్గంలో ఉన్న దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు.

## 21 కిలోల గంజాయితో నలుగురు అరెస్ట్



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కవిటి పోలీస్ స్టేషన్ పరిధి ఆర్.బెలగాం జాతీయ రహదారి వంతెన కింద 21.610 కిలోల గంజాయితో నలుగురిని అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పీ వి.వి.అప్పారావు చెప్పారు. ఒడిశా గజపతి జిల్లానకు చెందిన అంతులి బిర, తపన్ బిర, ఆకాష్ బిర, పిల్పా బర్దాన్ అనే నలుగురు అశోక్ చేవాల్ అలియాస్ రాజు అనే వ్యక్తికి గంజాయి ఇచ్చేందుకు 5వేల రూపాయలకు అంగీకారం కుదుర్చుకుని ఒడిశా కొండ ప్రాంతంలో రైతుల వద్ద కొనుగోలు చేసి మహారాష్ట్ర జిల్లాలో ఉండే రాజుకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా కవిటి ఎస్సై రవివర్మ అరెస్ట్ చేసి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ చిన్నంనాయుడు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ నుంచి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు నలుగురు ఎంపిక

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వైకుంఠరావు చెప్పారు. 8వ తరగతి చదువుతున్న గెద్దాడ యామిని కుసుమ, పటాన ఝాన్సీ, బోగిల భాగ్య, బందారు చంద్రికలు ఎంపికైనట్లు చెప్పారు. మండలంలో ఏడుగురు విద్యార్థులు ఎంపిక కాగా మోడల్ స్కూల్ నుంచే నలుగురు ఎంపిక కావడం విశేషమన్నారు. ఉపాధ్యాయులు కృష్ణన్, వెంకటరావు, రమణ, శివప్రసాద్‌లను అభినందించారు. సంవత్సరానికి 12వేల రూపాయలు చొప్పున నాలుగేళ్ల 48వేల రూపాయలు స్కాలర్‌షిప్ జమ చేస్తారని అన్నారు.

## యోగాతో శారీరక, మానసిక రుగ్మతల దూరం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

యోగా ద్వారా శారీరక, మానిసక రుగ్మతలు దూరమవుతాయని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉలాల భారతిదివ్య అన్నారు. స్థానిక సురంగిరాజా మైదానంలో పతాంజలి యోగా విజ్ఞాన శిబిరం నిర్వహించారు.పతాంజలి నిర్వాహకులు కె.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో యోగా శిబిరం చేపట్టారు. ఈ నెల 25 నుంచి 26 వరకు రామ్‌దేవ్ బాబా శిష్యులు రిటదేవ్ జీ మహరాజ్ ఆధ్వర్యంలో యోగా విజ్ఞాన్ శిబిరం జరుగుతుంది. ఇందుకు గాను జ్యోతి ప్రజ్వలన చేసి శంఖారావంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు, కౌన్సిలర్ ఆశి లీలారాణి, దుక్కిశ్యాం, రేణుకాచౌదరి, ఈశ్వర్, నీలాపు వాసు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రత్యేక నిపుణుల బృందం సర్వే

రాజాం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



రాజాం పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు సోమవారం ప్రత్యేక నిపుణుల బృందంతో సర్వే చేపట్టారు. ఈ సర్వేలో భాగంగా పట్టణ ప్రణాళిక అధికారి తేజేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంలో తేజేశ్వరరావు మాట్లాడుతూ కమిషనర్ రామప్పలనాయుడు ఆదేశాల మేరకు విశాఖపట్నం నుంచి ప్రత్యేక నిపుణుల బృందం వచ్చి ఆధునిక డీజీపీఎస్ మిషనరీతో సర్వే చేపట్టారని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే చర్యలు చేపడతామని తెలియజేశారు.

## జీసీసీ కార్యాలయం ఎదుట ఆదివాసీలు ధర్నా

సీతంపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ఆదివాసీలు సేకరిస్తున్న చింతపండు, కొండ చీపుర్లు మద్ధతు ధర పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం జీసీసీ కార్యాలయం ఎదుట ఆదివాసీలు కొండ చీపుర్లుతో నిరసన చేపట్టారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు ఆదివాసీలకు మద్ధతు పలికారు. ఆయన మద్ధతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు పండిస్తున్న చింత పండు కేజీ 50 రూపాయలకు, కొండ చీపుర్లు మొదటి రకం 70 రూపాయలు, రెండో రకం 60 రూపాయలు జీసీసీ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ వలన గిరిజనులకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిడ్డిక అప్పారావు, మండంగి లక్ష్మణ రావు, జీలకర్ర శ్రీరాములు, భాస్కరరావు, చిరంజీవులు, సవర గంగారావు తదితరులు పాల్గొన్నారు.

## దోనుబాయి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డీడీ

సీతంపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సీతంపేట మండలంలోని దోనుబాయి ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ డీడీ అన్నదొర సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లును పరిశీలించారు. పాఠశాలలో ఉన్న బోరు సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వంశధార డిగ్రీ విద్యార్థినులకు సంతూర్ స్కాలర్‌షిప్

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల వంశధార విద్యా సంస్థల్లో ప్రథమ సంవత్సరం డిగ్రీ చదువుతున్న ఇద్దరు విద్యార్థినులకు ఏడాదికి రూ.24వేలు చొప్పున సంతూర్ స్కాలర్‌షిప్ పొందినట్లు వంశధార విద్యాసంస్థల వ్యవస్థాపకులు చింతాడ అనిరుద్రుడు సోమవారం తెలియజేశారు. అర్హత కలిగిన ఇద్దరు విద్యార్థునిలకు ధరఖాస్తు చేయగా ఇద్దరికీ సంతూర్ స్కాలర్‌షిప్ రూ.24వేలు చొప్పున మొత్తం రూ.48 వేలు వచ్చిందన్నారు. డిగ్రీ కోర్సులలో ప్రవేశం పొంది, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు ఈ స్కాలర్‌షిప్ ఎంతో ఉపయోగకరమని అనురుద్రుడు అన్నారు. ఈ సందర్భంగా సంతూర్ సంస్థకు కృతజ్ఞుతలు తెలుపుతూ, సంతూర్ స్కాలర్‌షిప్ పొందిన ముద్దాడ యమున, కొన్ని శ్రావణిలకు ఆయన అభినందనలు తెలిపారు. రానున్న ఏడాదిలో మా విద్యా సంస్థలలో చేరిన విద్యార్థులకు అర్హతను అనుసరించి సంతూర్, ఎల్‌ఐసి, టిసిఎస్ స్కాలర్‌షిప్‌లకు ధరఖాస్తు చేయించి వాటిని పొందే విధంగా తమవంతు కృషి చేస్తామన్నారు స్కాలర్‌షిప్ సాధించిన ముద్దాడ యమున, కొన్ని శ్రావణిలకు వంశధార విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ చింతాడ వరుణ్‌తో పాటుగా కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు



బోళా లింగేశ్వరస్వామి శోభాయాత్రను కదు రమ్యంగా పురాణ ఇతిహాసాలతో కూడి ఉన్నటువంటి వేషధారణతో శివలింగం అలంకరణతో బూరగాం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ పెద్దల సహకారంతో గురుస్వామి దాసు మరియు కొక్కిలి దేవదత్తం గురుస్వాముల ఆధ్వర్యంలో హారేరామ హారే కృష్ణ భగవద్గీత ఓం నమశ్శివాయ నినాదాలతో హోరెత్తించారు.( ప్రభాతవార్త-కంచిలి)



శ్రీకాకుళం వార్త

## మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన సుప్రసిద్ధ శైవ క్షేత్రాలకు తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దేవాదాయ, ధర్మాదాయ శాఖాధికారులను సోమవారం ఆదేశించారు. ఈ నెల 26 నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవాలకు జిల్లా నుంచే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాదిగా రావివలస ఎండలమల్లికార్జునస్వామి దర్శనానికి విచ్చేస్తారని, అలానే మరో ప్రముఖ శైవక్షేత్రం శ్రీముఖలింగం, ఉమారుద్ర కోటేశ్వర ఆలయానికి (శ్రీకాకుళం) వస్తారని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల ఏర్పాట్లు, భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అన్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, మజ్జిగ అందించాలని, ఏర్పాట్లులో ఎక్కడా ఏ లోటూ రాకుండా చూడాలని సూచించారు. పోలీసు యంత్రాంగం అప్రమత్తమై భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వామి దర్శనం శీఘ్రంగా జరిగే విధంగా సులభ రీతిలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఘనంగా పాఠశాల సంసిద్ధత మేళా

కవిటి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సోమవారం కవిటి ప్రభుత్వ పాఠశాలలో జ్ఞానజ్యోతి 120 రోజులు అంగన్వాడీ మండల స్థాయి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు పాఠశాల సంసిద్ధత మేళాను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి మరియు బాలల అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి నాగరాణి రిబ్బన్ కటింగ్‌తో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ సంసిద్ధత మేళాలు అనేవి అంగన్వాడీ మరియు పాఠశాలలో నూతనంగా ప్రవేశించబోతున్న విద్యార్థిని, విద్యార్థుల్లో ఉన్న శారీరక, మానసిక, సామాజిక, ఉద్వేగ అభివృద్ధి రంగాల్లో వారి స్థాయిని అంచనా వేసి చివరకు వాళ్లకు పెద్దలు మరియు తల్లిదండ్రులు సమక్షంలో రిపోర్టు కార్డును ఇస్తారు. ఈ సంసిద్ధత మేళాలో నిర్వహించిన శారీరక, మానసిక, భావోద్వేగ, పూర్వ గణిత, భాష పరమైన స్టాల్స్ అందరినీ బాగా ఆకట్టుకున్నాయి. డీఆర్‌పి సిబ్బంది, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అర్హుడు రఘువర్మను గెలిపించండి

వీరఘట్టం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



అన్ని రంగాల్లో అర్హుడు, విద్యారంగంలో ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకు వచ్చిన కూటమి ప్రభుత్వం బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకపాటి రఘువర్మను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం వీరఘట్టం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కూటమి నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శాసనమండలి ఎన్నికల్లో ఏపీటీఎఫ్ ఇంకా ఇతర అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు అలాగే కూటమి ప్రభుత్వం బలపర్చిన పాలకపాటి రఘువరమను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు రఘువర్మను గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్‌లు మాట్లాడుతూ పార్టీ అధిష్టానాన్ని గౌరవించి అందరూ కలిసికట్టుగా రఘువర్మను గెలిపించేందుకు ముందుకు రావాలన్నారు. వీరఘట్టం మండలంలో 119 ఓట్లు ఉన్నాయని, వీరిని అందరూ వ్యక్తిగతంగా కలిసి మద్ధతు ఇవ్వాలని కోరాలన్నారు. భారీ ఎత్తున నిర్వహించిన సమావేశంలో వీరఘట్టం టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, పీఎసిఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, వీరఘట్టం నీటి సంఘం అధ్యక్షులు చింతా ఉమామహేశ్వరరావు, బొడ్డపాడు మాజీ సర్పంచ్ పొన్నాడ నాగేశ్వరరావు, దశమంతపురం మాజీ ఉపసర్పంచ్ అలుబిల్లి కుమారస్వామి, నడిమికెల్ల మాజీ సర్పంచ్ ప్రతినిధి ముద్ద వెంకటరమణ, జనసేన పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు సరిపల్లి అచ్యుతరావు, మత్స పుండరీకం, సాయి, జాని తదితరులు హాజరయ్యారు.

## మేము సైతం...



వీరఘట్టం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకపాటి రఘువర్మను గెలిపించాలని కోరుతూ స్థానిక కూటమి నాయకులు సోమవారం ప్రచారాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా వీరఘట్టంలోని పలు విద్యాసంస్థలకు ప్రచారానికి వారు స్వయంగా వెళ్లిన తరుణంలో మేము సైతం.. రఘువర్మకు మద్ధతుగా ఉంటామంటూ అధ్యాపకులు, ఉపాధ్యాయులు ముందుకు వచ్చి సంఘీభావం తెల్పడం అందరినీ ఆశ్చర్యపర్చింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలురు, బాలికోన్నత హైస్కూల్‌లోను, సెంట్ జేవిఆర్ తదితర పాఠశాలల్లో ప్రచారాన్ని నిర్వహించారు. అయితే కూటమి నాయకులకు వారంతా తమ మద్ధతును తెల్పడంతో వారిని కొనియాడారు. రఘువర్మకు మొదట ప్రాధాన్యత ఓటు వేస్తే ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యారంగం ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తారని కూటమి నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వీరఘట్టం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, పట్టణ శాఖ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు చింత ఉమామహేశ్వరరావు, జనసేన పట్టణశాఖ అధ్యక్షుడు సరిపల్లి అచ్యుతరావు, మత్స పుండరీకం, సాయి, జాని పాల్గొన్నారు.

## మూలపేటలో ప్రత్యేక పారిశుధ్యం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న మూలపేట గ్రామంలో సోమవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగించారు. హెచ్‌ఎన్‌పేట పంచాయతీ పోతునాయుడు పేట మురుగుకాలువ శుభ్రపరిచారు. వీధులను శుభ్రపర్చి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. చెత్తను వీధులలో పారివేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## పత్తిసాగు విప్లవీకరణతో తెల్లబంగారం పునరుద్ధరణ

టెక్కలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో 2024 ఖరీఫ్ సమయంలో 'సన్-వర్ధన్'(మీరు నమ్మదగిన పత్తి) ప్రాజెక్టును ప్రారంభించారు. పత్తి రైతుల కోసం ఈ రెండు రాష్ట్రాల్లోని మూడు జిల్లాల్లో స్పోర్ట్‌కింగ్ ఇండియా ఈ ప్రాజెక్టుకు నిధులిచ్చింది. తన పర్యావరణ అనుకూల క్రెమిట్ టెక్నాలజీని ఏటీజీసీ -బయోటెక్ అందించింది. టాటా ట్రస్ట్, టీమ్ అథెనా ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ రివైనింగ్ గ్రీన్ రివల్యూషన్ సెల్ (ఆర్‌జీఆర్) రైతులు పింక్ బాల్‌వార్మ్ (పీబీడబ్ల్యు) నుంచి బయట పడేందుకు సాయపడింది. ఈ సీఎస్‌ఆర్ కార్యక్రమం విజయవంతం కావడంతో ఉత్తరాదిలో పత్తి పునరుద్ధరణపై ఒక సమావేశం నిర్వహించారు.

## లాజిస్టిక్స్, డెలివరీ సామర్ధ్యాలలో పెట్టుబడులు ప్రధానం

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

లాజిస్టిక్స్‌తో పాటు డెలివరీ సామర్థ్యాలను వేగవంతం చేసేలా తమ పెట్టుబడులు ప్రధానంగా సాగాయని అమెజాన్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. అమెజాన్ ఇండియా 2024లో ప్రైమ్ సభ్యుల కోసం అత్యంత వేగంగా డెలివరీలు చేసిందన్నారు. అదే రోజు లేదా మరుచటి రోజు 41 కోట్లుకు పైగా వస్తువులను అందజేసిందన్నారు. కస్టమర్లు తమకు కావల్సినప్పుడు తమకు అవసరమైనది పొందారని, కస్టమర్లు కేవలం టైమ్‌ను మాత్రమే ఆదా చేయడం లేదు. ప్రూమ్ సభ్యులు అత్యంత వేగంగా, ఉచితంగా గత ఏడాది సగటున 3300 కూడా ఆదా చేశారు. వార్షిక క్రైమ్ సభ్యత్వం ఖర్చు కంటే రెండు రెట్లు ఎక్కువ అని చెప్పారు. అంతర్జాతీయంగా అమెజాన్ ప్రైమ్ 9 బిలియన్ యూనిట్లును అదే రోజు లేదా మరుచటి రోజు అందజేసింది.

## శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి హుండీ లెక్కింపు



చీపురుపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

చీపురుపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం రెండు లక్షల 29 వేల నూట ఇరవై ఒక్క రూపాయి వచ్చిందని దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి బి. శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. 2025 జనవరి 3 నుంచి 2025 ఫిబ్రవరి 24వరకు భక్తుల ద్వారా హుండీలో వేసిన ఆదాయాన్ని సమవారం నాడు ఆలయ ప్రాంగణంలో లెక్కించడం జరిగిందన్నారు. సోమవారం నాడు శ్రీ కోటమ్మ అమ్మవారి గ్రూపుఎ దేవాలయాలు కొట్టాం వారి సమోంలో హుండీలను తెరిచారు. గ్రామ పెద్దలు కానిస్టేబుల్ ఎం.సరస్వతి, ఆలయ సిబ్బంది సమక్షంలో ఉండి ఆదాయాన్ని లెక్కించడం జరిగిందన్నారు.

## రెండు రోజులు వైన్స్‌షాపులు బంద్



శృంగవరపుకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రెండు రోజులు పాటు వైన్స్ షాపులు మూసివేయాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయని ఎస్.కోట ఎక్సైజ్ సిఐ సి.హెచ్ రాజేష్ తెలిపారు. ఈ నెల 25వ తేదీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల రెండు రోజులు ముందుగా వైన్స్ షాపులతో పాటు బార్, కల్లు దుకాణాలు కూడా మూసివేయాలని ఆదేశాలు వచ్చాయన్నార. అలాగే వచ్చే నెల మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరగనుందని ఆ రోజు కూడా వైన్స్ షాపులు మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఎస్.కోట ఎక్సైజ్ పరిధిలో ఉన్న అన్ని వైన్స్‌షాపుల యాజమాన్యానికి తెలియజేశామని సిఐ రాజేష్ తెలిపారు.

## గ్రామ ప్రజలకు పిల్లలకు విలువైన సేవలు : ఎంపిడిఓ



రామభద్రపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని రామభద్రపురం 1,2 సచివా యాలు, అంగన్వాడీకేంద్రాలను ఎంపిడిఓ రత్నం సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలన, సచివాలయ సర్వే వివరాలను ప్రగతిని ఆమె అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పంచాయతీ హౌస్ టాక్స్ ఎంతవరకు వసూలు చేశారో వివరాలు తెలుసుకుని వాటిని తొందరగా వసూలు చేయాలని ఆదేశాలు ఆమె జారీ చేశారు.

## పిసా చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



కురుపాం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

పీసా చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిషత్ సీఈవో ఆర్.వెంకట్రామన్ అన్నారు. సోమవారం కురుపాం మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిడివో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో పిసా చట్టంపై జరుగుతున్న అవగాహన సదస్సును పరిశీ లించారు. సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. సీఈఓ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులకు పీసా చట్టంపై వారికునన హక్కులు విధి విధానాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈ నెల 13 నుంచి 24 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 2 ఉంచి ఆరు వరకు మండలంలోని పీసా ఉపాధ్య క్షుడు, కార్యదర్శులుగా ఎన్నిక కాబడిన సభ్యులకు సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు, సరపంచ్‌లు, వార్డుమెం బర్లు, మండల అధ్యక్షులు జడీపటీసీ సభ్యులు ఎంపిటిసిలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. వీరికి పలు సూచనలు చేశారు. ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సిరిమాను చెట్టుకు పూజలు చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం



సాలూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

సాలూరు ప్రజలు కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ శ్యామలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా ఆమె ప్రతిరూపమైన సిరిమాను చెట్టును నాయుడువీధి రామమందిరం వద్దకు కమిటీ సభ్యులు తీసుకురావడంతో పట్టణ ప్రజలు మహిళలు పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పార్టీ నాయకులు కార్యకర్తలతో అక్కడికి వెళ్ళి ఎంతో భక్తి శ్రద్దలతో సిరిమాను చెట్టుకు పూజలు నిర్వహించారు. ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న శ్యామలాంబ అమ్మవారి పండుగ అందరం కలిసి ఎంతో వైభవంగా జరిపించాలని కోరుకుంటున్నామని అలాగే ఆమ్మ దయతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాజీ డిప్యూటీ సీఎం ఆ చల్లని తల్లి శ్యామలాంబను కోరారు. దర్మకర్త యువరాజు, అప్పలనాయుడు, గిరిరఘు, అక్యాన అప్పారావు, మధు, పిరిడి రామకృష్ణ పాల్గొన్నారు.

## ముగిసిన ఆర్మీ రిజర్వ్ పోలీసుల శిక్షణ తరగతులు



పార్వతీపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

జిల్లా పోలీస్‌శాఖలో ఆర్మీ రిజర్వ్ విభాగం ముఖ్యమైనదని, శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుశాఖకు వెన్నెముకగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవి రెడ్డి అన్నారు. ఆర్మీ రిజర్వ్ పోలీసులకు 08 రోజులు పాటు నిర్వహించిన పునశ్చరణ తరగతులు ముగిసింది. సోమవారం పోలీస్ మల్టీ పంక్షన్ హాల్ నందు ముగింపు కార్యక్రమాన్ని ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఆర్మీ రిజర్వు పోలీసులు నిర్వహించే వివిధ రకాల విధులను, ఆయుదాల వినియోగంను ఈ మొబైలైజేషన్‌ను ప్రక్రియలో భాగంగా పునశ్చరణ చేయడం, వాటికి అవసరమైన సాంకేతికతను జోడించడం జరిగిందన్నారు. పోలీస్ జీవితం అద్దాల మేడ వంటిదని మనం ఏమి ఏసిన ప్రతి ఒక్కరి దృష్టి పోలీసుశాఖపై ఉంటుందని, ప్రజలు నిత్యం పోలీసులు తీరును గమనిస్తుంటారని పోలీసులు అందరికీ మార్గదర్శకంగా నిలిచి విధంగా ప్రవర్తించాలన్నారు. ఎఆర్ సిబ్బంది, అధికారులకు పేరేడ్ నిరన్వహణ, విఐపి సెక్యూరిటీ రక్షణ, ఆయుదాలను ఉపయోగించడంలో మెళకువులు, ఫైరింగ్ ప్రాక్టీస్, బందోబస్తు నిర్వమించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అత్యవసర పరిస్థితులలో ఎంఒబి కంట్రోల్ చేయడం, రైట్ గేర్ ఆపరేషను, యోగవంటి అన్ని రకాల నైపుణ్యాలను పున: సమీక్షించి వాటిలో నిష్ణాతులుగా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎఎస్పీ అంకిత సురాన, ఏఆర్ డిఎస్పీ దామస్‌రెడ్డి, ఎఆర్ ఆర్.ఐలు ఆర్.ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ అగ్ని ప్రమాదం సుమారు ఐదు లక్షల ఆస్తినష్టం



దత్తిరాజేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని కె.కొత్తవలస గ్రామానికి కూతవేటు దూరంలో పశువుల శాలల వద్ద తొమ్మిది గడ్డి కుప్పలు మూడు దాన్యం కుప్పలు మూడు పశువుల శాలల కాలి బూడిదయ్యాయని సుమారు ఐదు లక్షల రూపాయలు ఆస్థి నష్టం ఉంటుందని బాడంగి అగ్ని మాపక సిబ్బంది తెలిపారు. సోమవారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది గ్రామ విఆర్ఓ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. సోమవారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది గ్రామ విఆర్ఓ రెడ్డి అప్పలనాయుడు తెలిసిపిన వివరాలు ప్రకారం మరడ సింహచలం రంగడు దాన్యం పశువులశాఖ పప్పల ఈశ్వరరావు పశువుల శాల, మరణ శంకరరావు దాన్యం ముచ్చ ఈశ్వరరావు, అన్నపూర్ణ మరణ చిన్న శ్రీరామ తొమ్మిది గడ్డి కుప్పలు కూలి బూడిదయ్యాయన్నారు. ప్రభుత్వం మమ్మిల్ని ఆదుకోవాలని బాదితులు లబోదిబోమని కన్నీరు మున్నీరవుతున్నారు. సంఘటన స్థలానికి విఆర్ఓ గ్రామ పెద్దలు పరిశీలించారు.

## రామతీర్థం జాతర ఏర్పాట్లును పగడ్బందీగా చేయాలి : జిల్లా ఎస్పి వకుల్ జిందల్



నెల్లిమర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి జాతర ఈ నెల 26న జరుగునున్న దృష్ట్యా జాతర ఏర్పాట్ల ను జిల్లా ఎస్పి వకుల్ జిందల్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్బంగా పోలీస్ అధికారులతోనూ, దేవస్తానం అధికారులతోనూ సమావేశమయ్యారు.జాతర పరిసరాల మ్యాప్‌ను పరిశీలించారు. క్యూలైన్లను బారికేడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్డాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ రెగ్యులేషన్‌కు, వాహనాల పార్కింగ్‌ను పరిశీలించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆయన ఆదేశించారు.క్యూలైన్‌లను ఏర్పాటుచేసి త్వరిత గతిన దర్శనాలు అయ్యే విధంగా చూడాలని అన్నారు. సిసి కెమేరాలను ఏర్పాటుచేయాలని, వాటిని నిరంతరం సమీక్షించాలని అన్నారు. అంతకు ముందు సీతారాములను దరి శ్ంచుకునిపూజా కార్యక్రమాలు చేశారు. ఎస్పి వెంట విజయనగరం డిఎస్పి ఎం.శ్రీనివాసరావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్‌బి సిఐలు ఎవి లీలారావు, ఆర్‌విఆర్‌కె చౌదరి, ఎస్ఐ గణేష్, దేవస్తానం ఇఓ వై.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకం



లక్కవరపుకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ద్వారా సాగు చేస్తున్న ఉత్పత్తులను సోమవారం ఉదయం అమ్మకానికి ప్రకృతి వ్యవసాయ రైతులు పెట్టడం వీటిని కొనేందుకు ప్రజలు అధిక సంఖ్యలో అక్కడి తరలి వచ్చి రైతులు తెచ్చిన కూరగాయాలు ఆకురూరలను తక్కువ సమయంలోనే కొనుగోలు చేసుకునిపోయారు ఈ ఉత్పత్తులు లింగంపేట యూనిట్ చందులూరు యూనిట్‌లో మార్లపల్లి చందులూరు లచ్చంపేట, రేగ, కిత్తననపేట సంతపేట గ్రామాల్లో గల రైతులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల నుంచి తెచ్చి అమ్మడం జరుగుతంది. ప్రతి సోమవారం ఈ ఉత్పత్తులు ఈ కార్యాలయం వల్ల అమ్మకానికి ఉంచుతారని ప్రజలందరూ కూడా ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసే రైతులని ప్రోత్సహించాల్సిందిగా పిఆర్‌పి లక్ష్మి పిలుపు ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వినియోగించం వల్ల నేటి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక అనారోగ్య సమస్యలనుంచి విముక్తి పొందడంతో పాటు వారి జీవన ప్రమాణాన్ని పెంచుకోవడం ఆరోగ్యంఆ ఉండటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ్రతినిదులు ఎంపిటిసి యడ్ల కిశోర్ రంగనారాయపురం ఎంపిటిసి కలవలపిల్ల జగ్గన్నదొర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డబ్ల్యుపిసిని సందర్శించిన ఎంపిడిఓ



మక్కువ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కాశీపట్నం గ్రామ పంచాయతీలో సోమవారం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో వర్మీవానములను ఎంపిడివో డిడి స్వరూపారాణి విడిపిపెట్టారు. చెత్త నుంచి సంపద సృష్టించుకోవడం వల్ల పంచాయతీలు తన సొంత పంచాయతీల నుంచి వచ్చే చెత్త ద్వారా ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని ఆమె తెలిపారు. గ్రామాలలో చెత్త నుంచి సంపద ఏర్పరుచుకోవడం వల్ల గ్రామ పరిధలో ఉండే రైతులు చ్తె నుంచి వచ్చే వర్మీకంపోస్టు ద్వాఆర తమ సాగు భూములకు ఎరువుగా వాడుకోవచ్చని తద్వారా వాడిన ఎరువులు ఎటువంటి హానికరమైన రసాయన పదార్థాలు లేకుండా తమ పంటలను పండించుకోవచ్చని ఆమె సూచించారు. గ్రామస్థాయిలో వర్మీకంపోస్టు ఉండటం వల్ల ప్రతి ఒక్కరూ ఈ ఎరువు అందుబాటులో ఉంటుందని ఆమె తెఇపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఆరు నెలల చిన్నారిని కాపాడిన వైద్యుడు సుదీర్



గరివిడి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విజయనగరానికి చెందిన ప్రముఖ పల్మోనాలజిస్టు వైద్యులు డాక్టర్ సుదీర్ ఇతర వైద్య బృందం అత్యవసర చికిత్స చేసి ఆరు నెలలు చిన్నారిని కాపాడి చిన్నారి కుటుంబ సభ్యులు, వైద్య నుంచి డాక్టర్ సుదీర్ అభినందనలు అందుకున్నారు. ఒడిశాకు చెందిన ఆరు నెలలు శిశువు, తక్కువ రక్త ఆక్సిజన్ స్థాయిలతో విషమ స్థితిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి అత్యవసర విభాగానికి వచ్చింది. కాగా రోజు ఉదం పాప చింతపండు గింజను పీల్చిందని తల్లి తెలిపింది. డాక్టర్ హేమంత్, డాక్టర్ లక్ష్మణ నేతృత్వంలో ఎమర్జన్సీ బృందం వెంటనే చర్య తీసుకుని శిశువును త్వరగా రబాంకోస్కోపి సూట్‌కు తరలించారు. ఒక ఆశ్చర్యకరమైన మలుపులో ప్రముఖ పల్మోనాలజిస్టు డాక్టర్ సుదీర్ తలే అత్యవస బ్రాంకోస్కోపి నిర్వహించి శిశువు ఉపిరితిత్తులలో ఒక చెట్టు కొమ్మ చిక్కుకున్నట్లు కనుగొన్నారు. దీని వల్ల వాయువర్గాం పూర్తిగా అడ్డంకిగా మారింది వైద్య బృందం వేగంగా పనిచేఇ పది నిముషాల్లో బ్రాంకోస్కోపి బాస్కెట్‌ని ఉపయోగించి ఆ కొమ్మను విజయవంతంగా తొలగించారు. శిశువు చురుకుగా మారింది. ఆక్సిజన్ స్థాయిలు మెరుగుపడ్డాయి. చిన్నారిని డిశ్చార్జ్ చేశారు. ఆధునాతన నైపుణ్యంతో ప్రాణాలను కాపాడిన డాక్టర్ సుదీర్ వైద్య బృందానికి ఆ తల్లిదండ్రులు, విజయనగరం, వివాఖపటంనానికి చంఎదిన ప్రముఖ వైద్యులు బంధు మిత్రులు అభినందనలు తెలిపారు. తలే సీతారాం, ఝాన్సీరాణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.అనిల్‌కుమార్. డాక్టర్ టి.శిరీష, డాక్టర ఎం.నవ్య శృతి తదితరులు ప్రశంసలు అందించారు.

## ఉపాధి హామీ ద్వారా నీటి కుంతల ఏర్పాటు



చీపురుపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం ద్వారా సిఆర్డి పిడి దుమా వారి ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలోనూ నీటి కుంతల నిరామణానికి పనులను చేపడుతున్నామని ఉపాధి హామీ ఏపిఓ ఆదిబాబు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి మండలంలోని చనన నడిపల్లి పెదనడిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి రగామ పంచాయతీ పరిధిలో సుమారు పది ఫారం పండ్స్ నీటి కుంతలను ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేయనునా న్నమనానరు. చీపురుపల్లి మండలం మొత్తం మీద 190 నీటి గుంతలను తవ్వించడం లక్ష్యంగా తీసుకున్నామన్నారు. దీని ద్వారా రానున్న వర్షకాలంలో వర్షపు నీరు వృదా కాకుండా నీటి కుంతల వద్ద నిల్వ ఉండటంతో పాటు భూగర్భ జలాలు పెరుగుదలకు ఉపయోగపడతదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధి హామీ మేట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ది



శృంగవరపుకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ఒక్క సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర అధికార ్రతినిధి గొంప కృష్ణ తెలిపారు. సోమవారం ఎస్.కోట గొంప కృష్ణ నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో ముంచేసిందని ప్రస్తుతం సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ఎన్నికలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటారని త్వరలోనే సుమారు 16,500 మెగా డిఎస్సీ పోస్టులు భర్తీ చేస్తారని అలాగే 6,500 కానిస్టేబుల్ ఉద్యోగాఉల భర్తీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటపాటలతో విద్యను పిల్లలకు నేర్పించాలి



దత్తిరాజేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

దత్తిరాజేరు ప్రైమరీ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను పిల్లలకు నేర్పించాలని రీసోర్స్ ఉపాధ్యాయులు తెలిపారు. స్థానిక జిల్ల పరిషత్ హై స్కూల్లో ఐదో రోజు జ్ఞాన జ్యోతి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పిపిఎం, పిపి2,3 స్థాయిల గురించి వివరించారు. ప్రమైరీ విద్యార్థులకు సేవ చేసిన బాగ్యం అంగన్వాడీ టీచర్స్ కలిగిందన్నారు. శిక్షణ తరగతులు నేర్చుకున్న ప్రతి విషయాన్ని పిల్లలకు నేర్పించాలని అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలుగా తయారు చేయాలన్నారు. పిల్లలకు అంగన్వాడీ సెంటర్లో చేర్పించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబటి పకీరునాయుడు, మచ్చ అప్పారావు, మినీ అంగన్వాడీ సూపర్‌వైజర్లు శకుంతుల, ఇంద్ర, భవాని తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ ఆలయంలో అన్న సమారాధన



మక్కువ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బీసీ కాలనీ సమీపంలో ఉనన అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మండల వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు మావుడి రంగునాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద సుమారు వెయ్యి మందికి పైగా అన్న సమారాధన కార క్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుడు కాతా వెంకటరమణ, పొన్నాడ కృష్ణ, ముచ్చి వెంకట్రావు మరికొంతమంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25 Glorious years

## జగన్ తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

### విజయనగరం ఎమ్మెల్యే అదితి



విజయనగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి

శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో వైసిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు వ్యాఖ్యానించారు. చట్టసభల్లో బాధ్యతగా ప్రవర్తించాల్సిన ఎమ్మెల్యే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గవర్నర్ ప్రసంగం ప్రారంభం కాగానే ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప సభలో ఉండబోమని చెబుతూ సభను బహిష్కరించడం విచారకరమన్నారు. భారత రాజ్యాంగం ప్రకా రం ప్రజల తీర్పును బట్టి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష హోదా దక్కుతాయే కానీ, ఈ విధంగా అడుక్కుంటే వచ్చేది కాదని ఆమె ఆక్షేపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పెన్షన్లు తదితరాలు అమలు చేస్తున్నారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీలను ఏర్పాటు చేశారన్నారు.అదే విధంగా రైల్వేజోన్ ఏర్పాటుతో పాటు శరవేగంగా రాజధాని నిర్మాణం లాంటి వాటితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ శాసనసభ నుంచి అసూయతో వెళ్ళిపోయారని ఆమె విమర్శించారు. వైస్.ఎస్.జగన్ మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా చేసినప్పటికీ కనీసం సొంత నియోజకవర్గ ప్రజా సమస్యలపై సభలో మాట్లాడేందుకు రాకపోవడం ఆయన బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమన్నారు. వై.ఎస్.జగన్ అన్ని విధాల వైఫల్యం చెందారని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు.

## కూటమి ప్రభుత్వం ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ

### జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందించడంలో పూర్తిగా విఫలమైందని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజక వర్గ అధ్యక్షుడు, ఉమ్మడి విజయనగరం జిల్లా జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) విమర్శించారు. కూటమి ప్రభుత్వాన్ని ఆయన ప్రభుత్వం ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా ఆయన అభివర్ణించారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ సంస్థను ప్రైవేట్ పరం చేసే విధంగా అడుగులు వేస్తోందని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావే శాలలో విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి, శాసనసభ్యులు అందరూ కలిసి ఎంతవరకు లబ్ది చేకూరే విధంగా చేస్తారో చూస్తామన్నారు. ఈ జిల్లాకు రావాల్సిన నిధులన్నీ రాబట్టే విధంగా పోరాటం ఆయన కూటమి ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రాబోయే వేసవిలో మంచినీటి కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లాలోని మంత్రి, ఎమ్మె ల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో ఎన్ని ఇంటింటి కొళాయి కనెక్షన్లు ఇచ్చారనేది ధైర్యంగా చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో అభివృద్ధి పూర్తిగా కుంటి పడిపోయిందన్నారు. అధికార వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని, అధికారులు ఎవరు పనులు వారు చేయలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, తమ పాలనలో ఫలానా అభివృద్ధి కార్యక్రమం చేశామని గానీ, ఫలానా సంక్షేమం చేశామని గానీ చెప్పుకోలేని స్థితిలో కూటమి ప్రజా ప్రతినిధులు ఉన్నారని చిన్న శ్రీను వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కూటమి పాలనలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమైపోయారని ఆయన పేర్కొన్నారు.

## ఏన్నోఏళ్ళ నాటి కాలువ సమస్య చెక్



లక్కవరపుకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని కొట్యాడ గ్రామంలో గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉన్నా హైస్కూల్ వద్ద రాగానే అక్కడ సరైన కాల్వ మార్గం లేకపోవడంతో మురుగు నీరు రోడ్డు మీదన పారుతూ ఆ ఒక్క చోటకి రాగానే దుర్గంధం వెదజల్లేది. అయితే అక్కడ కాలువ నిర్మించేందుకు ఎంతో మంచి సర్పంచ్‌ల ప్రయిత్నించినా అక్కడ నివాసం ఉండే వారు సహకరించకపోవడంతో చేసేది లేక కాల్వ నిర్మాణం చేయకుండా వదిలేసి వారు అయితే ప్రస్తుత సర్పంచ్ కొట్యాడ దేవి ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలనే సంకల్పంతో ఆమె తమ ప్రయత్నాన్ని వదల్లేదు. చివరకు ఆర్.అండ్.బి మరమ్మతులలో భాగంఆ కొత్త రోడ్డు పనులు చేగయా ఇదే సమయంలో అక్కడ నివాసం ఉండే ప్రజలు కాల్వ పనులు చేయించాలని సర్పంచ్‌ని అడుగ్గా వెంటనే స్పందించిన ఆమె నీరు పోయేందుకు అవసరమైన కల్వర్టు కాలువ పనులు చేపట్టారు. దీంతో ఎన్నో ఏళ్ళుగా తీరని కాలు సమస్య తీరిందని గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. వర్షం కురిసిన సమయంలో మొత్తం మురుగునీరు రోడ్డుపై ఉండేది సాధారణ సమయంలో కూడా మరుగు నీరు ఎప్పుడూ రోడ్డుపై ప్రవహిస్తూ అటుగా ప్రయాణించే వాహనదారులకు గ్రామస్తులకు చాలా ఇబ్బంది కల్గించేది ఇప్పుడు ఇక ఆ సమస్య అక్కడ ఉండదు సర్పంచ్ తీసుకున్న చొరవతో ప్రజలు అభినందిస్తున్నారు.



## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

విజయనగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

స్థానిక రింగ్‌రోడ్డులో ఉన్న ఫైర్ చెస్ స్కూల్‌లో సోమవారం చెస్ అసోసియేషన్ ఆఫ్ విజయనగరం, ఆంధ్రా సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రాసెస్ అసోసియేషన్ సీఈఓ కె.వి.జ్వాలాముఖి పర్యవేక్షణలో బోగేశ్వరరావు-ఝాన్సీరాణి మెమోరియల్ రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఐదు జిల్లాల నుంచి దాదాపుగా 150 మంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా జె.నాగరాజు, బి.శ్రవ్యశ్రీ, బి.సాకేత్ నిలిచారు. వీరికి నగదు బహుమతి అందజేశారు. ఫైర్ చెస్ స్కూల్ సిబ్బంది పి.అర్చన, ఎన్.పద్మ, ఎ.దామోదరరావు పాల్గొన్నారు.

## చనమల్లుపేటలో ఆర్‌డిఓ కీర్తి విచారణ



నెల్లిమర్ల,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని గుషిణి పంచాయితీ చనమల్లుపేటలో విజయనగరం ఆర్‌డిఓ డి.కీర్తి సోమవారం పర్యటించారు. ఇటీవల ఆ గ్రామానికి చెందిన రైతు చనమల్లు అబద్దం నెల్లిమర్లలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పురుగు మందుతో ఆత్మహత్యా యత్నం చేసిన సంగతి పాఠకులకు విదితమే. దీనిపై విచారణ చేసేందుకు ఆర్‌డిఓ ఆ గ్రామంలో పర్యటించారు. రైతు అబద్దంతోనూ, కుటుంబీకులతోనూ మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని, అనవసర ఆందోళన చెందవద్దని అన్నారు. తొలుత అబద్దం భూములను సర్వే చేసి తనకు నివేదిక సమర్పించాలని తహసీల్దార్‌ను, మండల సర్వేయర్‌ను ఆదేశించారు. అయితే అబద్దం సాగుచేస్తున్న భూములు స్వంతవేనని గుర్తించారు. అయితే ఎలాంటి రిజిష్టర్డ్ డాక్యుమెంట్లు లేవని గుర్తించారు.అబద్దంకు అమ్మిన రైతులను కూడా పిలిపించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుదర్శనరావు, మండల సర్వేయర్ టి.దివ్య మానస, ఆర్ఐ వేణుగోపాల్, గ్రామ సర్వేయర్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ప్రతిష్ట పెరిగేలా కృషిచేయాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

అంగన్‌వాడీల ప్రతిష్ట పెరిగేలా బోధకులు కృషి చేయాలని ఎంఇఓలు యుఎస్ఎన్ మూర్తి ఈపు విజయ్ కుమార్ అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అంగన్‌వాడీ బోధకుల శిక్షణా తరగతులను వారు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం జరుగుతున్న తీరును సమీక్ష చేశారు. శిక్షణా అంశాలను బోధకులు ఆకళింపు చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకలాపాలను తల్లిదండ్రులకు తెలిసేలా, పిల్లలు ఆకట్టుకునేలా కృషిచేయాలని అన్నారు. కనీస వయసు దాటిన పిల్లలు అంగన్‌వాడీల్లో చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు.రీసోర్స్ పర్సన్‌లు కె.రాజేష్, వాసుదేవాచారి, మద్దిల సన్యాసిరావు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు ఆల్తి జ్యోతి, బొద్దల శారద, త్రినాధ, ఉమ తదితరులు వ్యవహరించారు.

